ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ. 03.01.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రకటించారు.

2. రాష్ట్రంలో రైతులకు అన్నీ విధాలా బాసటగా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు.

3. సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో రెండో ఉద్యాన్ ఉత్సవ్ ప్రారంభమైంది. ఈనెల 11 వరకు ఈ ఉత్సవం కొనసాగుతుంది.

4. ఛత్తీస్ గఢ్ లో ఈరోజు జరిగిన రెండు వేర్వేరు ఎన్ కౌంటర్ లో 14 మంది మావోయిస్ట్ లు మరణించారు.

**భట్టి విక్రమార్క**

కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులకు ఉచిత విద్యుత్ అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాసన సభలో ప్రకటించారు. ఇప్పటికి గృహలక్ష్మి పథకం అందని అర్హులు ఎవరైన ఉంటే ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాల్లో ఉండే ప్రజాపాలన అధికారులను సంప్రదించాలని సూచించారు. రాష్ట్రంలో 200 యూనిట్ల వరకు ఉచిత గృహ విద్యుత్ సరఫరా- గృహ జ్యోతి పథకం కింద ఇంతవరకు 27 లక్షలపైగా కుటుంబాలకు లబ్ది చేకూరిందనీ , గత నెల వరకు 3 వేల 593 కోట్ల రూపాయియా కు పైగా ప్రభుత్వం విద్యుత్ పంపిణీ సంస్థలకు

చెల్లించీందనీ ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. శాసన సభ ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ , అర్హులైన కుటుంబాలన్నిటికీ ఈ పథకం వర్తిస్తోందని పేర్కొన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఉచిత విద్యుత్ కనెక్షన్ కింద ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం గత రెండేళ్ళలో 13 వేల కోట్ల రూపాయిలపైగా ఖర్చు చేసినట్లు వివరించారు

**(Soundbyte- Dy CM)**

**MSL**

**రైతులు**

రాష్ట్రంలో రైతులకు అన్నీ విధాలా బాసటగా ఉండేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానం ఇస్తూ .. పత్తి, సోయా లాంటి పంటల కొనుగోలు విషయంలో CCI, నాఫెడ్ నిబంధనల సడలింపుకు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రానికి సోయా కొనుగోలు పరిమితి 72 వేల మెట్రిక్ టన్నులు ఉండగా , రాష్ట్రంలో 3 లక్షల కు పైగా మెట్రిక్ టన్నుల పంట దిగుబడి లభించిందని, నిబంధనల కారణంగా కేంద్ర సంస్థలు సోయా పంటను కొంత తిప్పి పంపినట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఏడాది వానాకాలం సీజన్ లో 40 వేల కోట్ల రూపాయిల పంట రుణాలిచ్చినట్లు ప్రస్తుత యాసంగి సీజన్ లో కూడా రైతులకు పంట రుణాలు కావలసిన మేరకు పంపిణీ అయ్యేలా చూస్తామని మంత్రి భరోసా ఇచ్చారు. కూరగాయల సాగును కూడా ట్రిబుల్ ఆర్ పరిధిలో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందనీ, కూరగాయలను ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరేందుకు వీలుగా రాష్ట్రంలో ప్రోత్సాహకాలు అందిస్తున్నట్లు చెప్పారు.

**(Soundbyte- Tummala)**

**MSL**

**పంచాయితీ బిల్లు:**

పంచాయితీరాజ్ చట్టం సవరణ బిల్లు 2026 ను రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి అనసూయ సీతక్క శాసనసభలో ప్రవేశ పెట్టారు. పంచాయతీరాజ్ చట్టంలోని 21 వ సెక్షన్ సవరించేందుకు ఈ బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రధానంగా , ఇద్దరు పిల్లలకు మించి సంతానం ఉంటే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో పోటీకి అనర్హులు అన్న నిబంధనను , ఈ సవరణ ద్వారా తొలగించేందుకు ప్రతిపాదించింది. దీనిపై గతంలో ఆర్డినెన్స్ జారీ కాగా , ఈ రోజు సంబంధిత బిల్లును మంత్రి సభలో ప్రవేశపెట్టారు. కాగా , తెలంగాణ పబ్లిక్ సర్వీసుల నియామకాల క్రమబద్ధీకరణ, సిబ్బంది తీరు, వేతన స్వరూపాన్ని హేతుబద్ధీకరించే సవరణ బిల్లు 2026 ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాసన సభలో ప్రవేశ పెట్టారు.

**---MSL**

**ఐ కేర్ క్లినిక్స్:**

రాష్ట్ర వ్యాప్తంగా కంటి వైద్య సేవలను పటిష్టం చేసేందుకు 'ఐ కేర్ క్లినిక్స్' ను ఏర్పాటు చేయనున్నట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ప్రకటించారు.
శాసనమండలిలో ఈ ఉదయం ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ, ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా డే కేర్ కేన్సర్ సెంటర్లు ప్రారంభించినట్లూ , కేన్సర్ స్క్రీనింగ్, డయాగ్నసిస్, కీమోథెరపీ వంటి సేవలు ఈ క్లినిక్‌లలో అందిస్తున్నట్లూ వెల్లడించారు.
ఈ క్లినిక్‌ల నిర్వహణలో సరోజినీ దేవి కంటి ఆసుపత్రి 'హబ్' (Hub)గా వ్యవహరిస్తుందన్నారు. సమన్వయం కోసం , స్క్రీనింగ్, సర్జరీలను పర్యవేక్షించడానికి ఒక ఆప్తాల్మాలజీ నిపుణుడిని 'నోడల్ ఆఫీసర్'గా నియమించినట్లు చెప్పారు.

**----MSL**

**ఉత్తమ్ కుమార్ రెడ్డి**

ఉత్తర తెలంగాణలో నీటిపారుదల ప్రాజెక్టులన్నీ సత్వరమే పూర్తి చేస్తామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ రోజు శాసనసభలో చెప్పారు. 50 వేల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని, దీనిపై స్థానిక శాసన సభ్యులు, అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు.

**డెస్క్**

**టెట్-2026**

రాష్ట్రంలో టెట్ ఆన్ లైన్ పరీక్షలు ఈరోజు ప్రారంభమయ్యాయి. మొదటి విడత ఉదయం 9 గంటల నుంచి 11 గంటల 30 నిమిషాల వరకు, రెండో సెషన్ మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల 30 నిమిషాల వరకు నిర్వహిస్తారు. మొత్తం 18 జిల్లాల్లో 97 పరీక్షా కేంద్రాలలో ఈ నెల 20 వరకు పరీక్షలు జరుగుతాయి. టీజీ టెట్ కి ఈ సారి మొత్తం 2 లక్షల 37 వేల దరఖాస్తులు అందాయి.

**డెస్క్**

**సావిత్రిబాయి పూలే జయంతి**

సామాజిక కార్యకర్త, మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. మాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఎక్స్ రోడ్డు వద్ద జ్యోతిబాపూలే విగ్రహానికి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. కాగజ్ నగర్ మండలంలోని కోస్ని వద్ద బి ఆర్ ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మహిళలతో కలిసి వెళ్లి పూలే దంపతుల విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**పీటీసీ – ఆసిఫాబాద్**

**రాష్ట్రపతి నియలం**

సికింద్రాబాద్ రాష్ట్రపతి నిలయంలో ఈరోజు నుంచి ఈనెల 11 వ తేదీ వరకు రెండో ఉద్యాన్ ఉత్సవ్ నిర్వహిస్తారు. ఉద్యాన్ ఉత్సవ్ సందర్భంగా రాష్ట్రపతి నిలయాన్ని ప్రజలు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఉచితంగా సందర్శించవచ్చు. ఇందుకు రాష్ట్రపతి భవన్ వెబ్ సైట్ ద్వారా లేదా రాష్ట్రపతి నిలయం దగ్గర ఏర్పాటు చేసిన కియోస్క్ ద్వారా సందర్శకులు తమ పేర్లను నమోదు చేసుకోవచ్చు. ఈ ఉత్సవంలో సుమారు 50 స్టాళ్ళలో 120 మంది తమ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్నారు. ముఖ్యంగా వ్యవసాయ రంగ ఆవిష్కరణలు , వ్యాపార

అవకాశాలు, విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రదర్శించారు. వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించే గ్రీన్ నాలెడ్జ్ హబ్ పోషక విలువలున్న చిరుధాన్యాల ఉత్పత్తులను ప్రోత్సహించే మిల్లెట్ మండి, స్టార్టప్ హట్, సేంద్రీయ ఉత్పత్తులు, జీఐ ట్యాగ్ ఉత్పత్తులు, గిరిజన హస్తకళల ప్రదర్శనకు ఎకో బజార్ , బయో ఇన్‌పుట్స్, నర్సరీ మొక్కల విక్రయానికి ప్లాంట్ అండ్ ప్రొడ్యూస్, విభాగాలతో పాటూ రైతు ఉత్పత్తిదారుల సంఘాల నుంచి నేరుగా ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు కూడా ప్రత్యేక జోన్ ఏర్పాటు చేశారు.

**MSL**

**ఇంటర్ పరీక్షలు**

ఇంటర్ విద్యార్థుల హాల్ టికెట్ నంబర్ , పరీక్షా కేంద్రం చిరునామా వివరాలను విద్యార్థుల తల్లిదండ్రుల వాట్సప్ ద్వారా తెలిపేందుకు ఇంటర్ బోర్డు చర్యలు తీసుకుంది. ఏవైనా తప్పులు దొర్లితే సరిచేసుకునేందుకు ఈ నెల 20 నుంచి హాల్‌టికెట్లను తల్లిదండ్రుల వాట్సాప్‌నకు పంపించనున్నట్టు ఇంటర్‌బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. తప్పులుంటే కాలేజీ ప్రిన్సిపాళ్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కాగా , వచ్చే నెల 25 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభంకానున్నాయి.

**డెస్క్**

**ఛత్తీస్‌గఢ్ – మావోయిస్టులు**

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ డివిజన్‌లో ఈ రోజు భద్రతా దళాలు నిర్వహించిన రెండు వేర్వేరు ఎన్‌కౌంటర్లలో మొత్తం పద్నాలుగు మంది మావోయిస్టులు మృతిచెందారు. సుక్మా జిల్లా కాంటా ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లా బసగూడా ప్రాంతంలో మరో ఎన్ కౌంటర్లో ఇద్దరు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఏకే –47 రైఫిల్ , ఎస్ఎల్ఆర్ రైఫిల్‌తో పాటు ఇతర ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

NSD

**రోడ్డు భద్రత మాసోత్సవాలు**

ఆసిఫాబాద్ జిల్లాలో పోలీసుల ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....

బైట్ ... దోత్రో ... కలెక్టర్

పిటిసి, ఆసిఫాబాద్

**వాతావరణం**

ఆసిఫాబాద్ జిల్లాలో అత్యల్ప ఉష్ణోగ్రత 12.6° నమోదు కాగా జిల్లాలోని అన్ని మండలాల్లో కూడా 16° లోపు ఉష్ణోగ్రత నమోదయింది. నిన్న సాయంత్రం 4 గంటల నుండి తీవ్రమైన పొగ మంచుతో రహదారులు కనిపించక వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పొగ మంచు నేపథ్యంలో జాతీయ రహదారిపై వాహన దారులు తక్కువ వేగంతో వెళ్లాలని జిల్లా ఎస్పీ నితిక పంత్ సూచించారు. పొగమంచు ప్రమాదాల నేపథ్యంలో పరిమిత వేగంతో వెళ్తూ , ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ వాహనదారులకు సూచించారు. జిల్లాలో ఉన్న నాగార్జున సాగర్, విజయవాడ, అద్దంకి జాతీయ రహదారులపై పొగమంచు కారణంగా ఉదయం , సాయంత్రం వేళల్లో ప్రయాణం ఇబ్బందిగా మారిందని, జాగ్రత్తలు తీసుకుంటే ఈ ప్రమాదాలను నివారించవచ్చని చెప్పారు.

**పీటీసీ – ఆసిఫాబాద్, నల్గొండ**

**పొగమంచు**

రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా పొగ మంచి కమ్ముకుంది. ఉదయం 10 గంటల వరకు పొగ మంచు కురుస్తుండడంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. జిల్లాలోని గంభీరావుపేటలో కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదైనట్టు అధికారులు తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఈ నెల 6 నుంచి 'సదరం' వైద్య శిబిరాలు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ విద్యాచందన ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 16 విభాగాలకు సంబంధించి ఈనెల 6 , 9, 20, 23, 27 తేదీల్లో 5 రోజుల పాటు ఈ క్యాంపులు జరుగుతాయని ఆమె వివరించారు. దివ్యాంగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్లాట్ బుక్ చేసుకున్న వారు నిర్ణీత తేదీల్లో ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని ఆమె సూచించారు.

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**మంచిర్యాల జిల్లా**

మంచిర్యాల జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన అన్ని రకాల రుణాలపై చర్చించారు.

**పీటీసీ – మంచిర్యాల**

**మాంజా:**

సింథటిక్ మాంజా దారం వినియోగం వల్ల పక్షులు , జంతువులు, మనుషుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడడంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు 'రెస్పాన్సిబుల్ కైట్ ఫ్లయింగ్' పేరుతో పక్షుల ప్రేమికులు హైదరాబాద్ సంజీవయ్య పార్క్ వద్ద రెండు కిలో మీటర్ల ర్యాలీ నిర్వహించారు. అటవీ విభాగం ముఖ్య సంరక్షిణాధికారిణి డాక్టర్ సి సువర్ణ , ఈ రన్ ను జెండా ఊపి ప్రారంభించారు.

**MSL**

**ఓటరు జాబితా**

మున్సిపాలిటీలలో ఓటరు జాబితా ప్రదర్శించామని, తమ ఓటు ఎక్కడ ఉందో చూసుకోవాలని నిర్మల్ జిల్లా అదనపు పాలనాధికారి ఫైజాన్ అహ్మద్ తెలిపారు. జిల్లాలోని ఖానాపూర్, నిర్మల్,

బైంసా మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు ఓటు హక్కు ఎక్కడ ఉందో పరిశీలించుకుని, అభ్యంతరాలు ఉంటే సంబంధిత మున్సిపాలిటీలో సంప్రదించాలని కోరారు.

**పిటిసి - నిర్మల్**

**ఆపరేషన్ స్మైల్**

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికలను గుర్తించి , 14 సంవత్సరాలు కంటే తక్కువ వయసు ఉంటే , పనిలో పెట్టుకున్న వారిపై కేసులు నమోదు చేసేలా చర్యలు తీసుకుంటామని ములుగు జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ కె.వసుధ అన్నారు. ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో ఆమె మా ఆకాశవాణి ప్రతినిధితో మాట్లాడుతూ....

**బైట్ వసుధ**

**పీటీసీ - ములుగు**

**కలెక్టర్ బి చంద్రశేఖర్**

మున్సిపాలిటీలలో పారిశుద్ధ్యం లోపిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని నల్గొండ జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ హెచ్చరించారు . వీధుల్లో చెత్త వేసేవారికి జరిమానా విధించి వసూలు చేయాలని అధికారులను ఆదేశించారు.. నల్గొండలో ఈ తెల్లవారు జామున ఆకస్మిక తనిఖీలు చేపట్టిన కలెక్టర్ స్థానికులతో మాట్లాడి పారిశుధ్య పనులు , తాగునీటి సరఫరాతో పాటు వారి సమస్యలు అడిగి తెలుసు కున్నారు. అమృత్-2 కింద నల్గొండలోని మోతికుంట బండ్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలనీ మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ ను ఆదేశించారు.

**పీటీసీ - నల్గొండ**